

సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com

నిజామాబాద్
కామారెడ్డి



గురువారం 1 జనవరి 2026 6 పేజీలు

## జిల్లా బ్యాంక్ మేనేజర్‌లతో భద్రత సమీక్ష సమావేశం

# నిర్వహించిన పోలీస్ కమిషనర్

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి.**

నిజామాబాద్ జిల్లాలో ఈ మధ్యకాలంలో ఏటీఎం లో దొంగతనం కావడం వలన, వాటిలో గల లోపల గురించి జిల్లాలోని బ్యాంకు మేనేజర్ లతో, క్యాష్ సప్లై ఏజెన్సీ ల తో సమన్వయ , భద్రత సమీక్ష సమావేశం నిర్వహించిన పోలీస్ కమీషనర్.నిజామాబాద్ జిల్లాలో ఇటీవల ఏటీఎం సెంటర్లలో బ్యాంక్ లలో జరుగుతున్న దొంగతనాల నేడు పోలీస్ కమీషనర్ కార్యాలయం లోని కమాండ్ కంట్రోల్ హల్ యందు జిల్లా లోని అన్ని బ్యాంకు అధికారులతో, క్యాష్ సప్లై ఏజెన్సీ ల తో సమన్వయ , భద్రత సమీక్ష సమావేశం సమీక్షా సమావేశం నిజామాబాదు పోలీస్ కమీషనర్ పి. సాయి చైతన్య, నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్ మాట్లాడుతూ నిజామాబాద్ జిల్లాలో ఇటీవల కొన్ని ఏటీఎం సెంటర్లలో దొంగతన ఘటనలు జరగడం పట్ల పోలీసు శాఖ తీవ్రంగా స్పందిస్తున్నది , ఏటీఎం సెంటర్ల బ్యాంకులలో ప్రజలు దాచుకొన్న డబ్బుల భద్రత విషయంలో బ్యాంకులు మరింత బాధ్యతతో వ్యవహరించాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా సీపీ గారు తెలిపారు. ప్రతి ఏటీఎం సెంటర్లో పనిచేసే విధంగా సీసీటీవీ కెమెరాలు ఉండాలని, వాటి రికార్డింగ్ కనీసం 30 రోజులపాటు భద్రపరచాలని సూచించారు. అలాగే అలారం వ్యవస్థలు, సెక్యూరిటీ గార్డుల ఏర్పాటు, సరైన లైటింగ్ వంటి భద్రతా చర్యలు తప్పనిసరిగా అమలు చేయాలని సూచించారు. ఏటీఎం సెంటర్ల వద్ద అనుమానాస్పద వ్యక్తులు లేదా ఘటనలు గుర్తించిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్కు సమాచారం అందించాలని బ్యాంకు సిబ్బందికి సూచించారు. పోలీస్ శాఖ బ్యాంకుల సహకారంతో సమన్వయంగా పని చేస్తూ, సొసైటీ కి నష్టం కలగకుండా ఇలాంటి నేరాలను పూర్తిగా నియంత్రించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని (మిగతా 2లో)



## మొరం గుట్టలు

# మాయం చేస్తున్న ఘనులు

### - పట్టించుకోని అధికారులు

**సూర్య మోపాల్**

జిల్లాలో మైనింగ్ మాఫియా రెచ్చిపోతుంది. పగలు రాత్రి తేడాలేకుండా గుట్టలను మాయం చేస్తుంది. స్పందించాల్సిన అధికార యంత్రాంగం చోద్యం చూస్తుంది. నిజామాబాదు నగర శివారులోని మల్లరం డెంటల్ కాలేజీ సమీపంలో గల మొరం గుట్టలోకొందరు గత కొద్ది రోజులుగా అక్రమ మైనింగ్ కు పాల్పడుతున్నారు. ప్రభుత్వం పనుల పేరిట నిజామాబాద్ రూరల్ తాసిల్దార్ నుంచి దొడ్డి దారిలో తాత్కాలిక అనుమతులు తీసుకోని ఇష్ట రాజ్యాంగా తవ్వకాలు చేపడుతున్నారు. రోజుకు వందల కొద్ది టిప్పార్లనుతరలించి పెద్ద మొత్తం లో సొమ్ము చేసుకుంటున్నారు. వాస్తవానికి తహసీల్దార్ పేరిట ప్రభుత్వ పనులకు అనుమతులు ఇచ్చినప్పటికి దీనికి సైతం ఓ లెక్క ప్రకారం ఉంటుంది. ప్రతి టిప్పారుకు వే బిల్లు సహా వాహనాన్ని ఎక్కడ అన్ లోడింగ్ చేస్తున్నారనేది వివరాలు స్పష్టంగా తెలియజేయాల్సి ఉంటుంది.కానీ ఈ నిబంధనలను తుంగలో తొక్కి మొరం మాపియా ఇష్టరాజ్యాంగ అక్రమ మైనింగ్ కు పాల్పడుతుంది.





## కళాభవన్ నిధులు వెంటనే మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరిన

# అర్బన్ ఎమ్మెల్యే..

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

నిజామాబాద్ నగరంలో నిర్మాణంలో ఉన్న కళాభవన్ (కళాభారతి) పనులను పూర్తి చేయడానికి అవసరమైన నిధులను వెంటనే మంజూరు చేయాలని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం ప్రారంభమైన శాసనసభ శీతాకాల సమావేశాల్లో జీరో అవర్లో మాట్లాడిన ఆయన, నిజామాబాద్ జిల్లా కళలు, కళాకారులు, సాహిత్యానికి పుట్టినిల్లు అని పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో రూ.116 కోట్లతో కళాభారతి నిర్మాణానికి శంకుస్థాపన చేయగా, ఇప్పటివరకు కేవలం రూ.50 కోట్ల నిధులే విడుదల కావడంతో పనులు మధ్యలోనే నిలిచిపోయాయని (మిగతా 2లో)

## బాధ్యతలు స్వీకరించిన

# కలెక్టర్ ఇలా త్రిపాఠి

### - స్వాగతం పలికిన అదనపు కలెక్టర్లు, అధికారులు

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

నిజామాబాద్ జిల్లా కలెక్టర్ గా ఇలా త్రిపాఠి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. మధ్యాహ్నం 2.40 గంటల సమయంలో సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం వద్దకు చేరుకున్న జిల్లా కలెక్టర్ ను అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, సబ్ కలెక్టర్లు వికాస్ మహతో, అభిగ్యాన్ మాల్వియ సాదరంగా స్వాగతం పలికారు. నేరుగా తన చాంబర్ కు చేరుకున్న కలెక్టర్ అధికా రికంగా బాధ్యతలు చేపట్టారు. బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా కలెక్టర్ ను పలువురు శాఖల అధికారులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలు అందించి పరిచయం చేసుకున్నారు. కలెక్టరేట్ ఏ.ఓ ప్రశాంత్, ఉద్యోగ సంఘాల నాయకులు కలెక్టర్ కు పూల మొక్కలు అందించి స్వాగతం పలికారు.



## బాల సదనం చిన్నారులతో కలసి నూతన సంవత్సర వేడుకలలో

# జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

కామారెడ్డి జిల్లా కేంద్రంలో బాలసదనం చిన్నారులతో నూతన సంవత్సర వేడుకలు జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ బుధవారం జిల్లా కేంద్రంలోని బాలసదనంలో నివసిస్తున్న చిన్నారులతో కలిసి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులతో కలిసి కేక్ కట్ చేసి వారికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం చిన్నారులతో కలసి సహపంక్తి భోజనం చేసి, వారి సంక్షేమం పట్ల జిల్లా యంత్రాంగం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని కలెక్టర్ తెలిపారు. బాలల భవిష్యత్తు తీర్చిదిద్దడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆయన ఆకాంక్షించారు. చిన్నారులతో కలిసి భోజనం చేస్తూ, వారితో ఆత్మీయంగా ముచ్చటించిన జిల్లా కలెక్టర్ వారు పెద్దయ్యాక ఏమవుతారో ఆసక్తిగా అడిగి తెలుసుకున్నారు. చిన్నారుల సమాధానాలను ఆనందంగా స్వీకరించి, వారి కలలు (మిగతా 2లో)



## బడాపహాడ్ దర్గా ఉర్సు గంధం ఊరేగింపులో పాల్గొన్న ప్రజాప్రతినిధులు.

**సూర్య బాన్సువాడ**



బాన్సువాడ నియోజకవర్గం, వర్ని మండలం పరిధిలోని ప్రముఖ హాజ్రత్ సయ్యద్ షాదుల్లా హస్సేని బాబా దర్గా (బడాపహాడ్) ఉర్సు ఉత్సవాల్లో భాగంగా బుధవారం జలాల్పూర్ గ్రామంలో నిర్వహించిన గంధం ఊరేగింపు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి,రాష్ట్ర ఆగ్రోస్ చైర్మన్ కాసుల బాలరాజ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. వారితో పాటు వర్ని మండలానికి చెందిన ప్రజాప్రతినిధులు,వివిధ రాజకీయ నాయకులు, పెద్ద సంఖ్యలో మైనారిటీ సోదరులు పాల్గొని ఊరేగింపును విజయవంతం చేశారు.

## పేదల పెన్నిధి సునీల్ రెడ్డి

**సూర్య వేల్పూర్**



వేల్పూర్ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ బాల్కొండ నియోజకవర్గ ఇన్చార్జ్ ముత్యాల సునీల్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పేదల పెన్నిధి అందరీ హృదయాలో ఆత్మీయునిగా చోటు సంపాదించిన ముత్యాల సునీల్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ కేక్ కట్ చేశారు. అనంతరం ఒకరినొకరు కేక్ తినిపించుకొని సంబరాలు నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గడ్డం నర్సారెడ్డి, జాగరియాల చరణ్, అంక్సాపూర్ చిన్నారెడ్డి, బుట్టి మధు, రమణ, జాగిరపు శోభన్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## బట్టికిరి ఆనంద్ దశదిన కర్మ కార్యక్రమం లో పాల్గొన్న అర్బన్ ఎమ్మెల్యే..

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

రోటరీ నగర్కు చెందిన బీజేపీ పార్టీ క్రియాశీల కార్యకర్త, అర్బన్ ఎమ్మెల్యే అనుచరుడు బట్టికిరి ఆనంద్ దశదిన కర్మ కార్యక్రమం రోటరీ నగర్లో నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో అర్బన్ ఎమ్మెల్యే, ధన్ పాల్ సూర్యనారాయణ పాల్గొని ఆనంద్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆనంద్ కుటుంబ సభ్యులను పరామర్శించారు,అదేవిదంగా బీజేపీ పార్టీ తో పాటు తను కూడ వ్యక్తిగతంగా ఎల్లవేళలా ఆనంద్ కుటుంబానికి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగోల్ల. లక్ష్మినారాయణ,మాజీ కార్పొరేటర్ ప్రభాకర్, మఠం. పవన్, ముండాడ. పవన్, మండల్ బీజేపీ ప్రసిడెంట్ బాబీ సింగ్ స్థానిక కార్యకర్తలు, రోటరీ నగర్ ప్రాంతానికి చెందిన బంధుమిత్రులు పాల్గొని ఆనంద్ కి నివాళులు అర్పించారు.

## కళ్యాణ లక్ష్మి చెక్కులను అందజేసిన సర్పంచ్ స్రవంతి గౌడ్.

**సూర్య ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి మండలంలోని అన్నసాగర్ గ్రామంలో కళ్యాణ లక్ష్మి చెక్కులను లబ్దిదారులకు అన్నసాగర్ సర్పంచ్ స్రవంతి సాయగౌడ్, ఉప సర్పంచ్ గోరుగంటి నాగరాజు, మంగళవారం పంపిణీ చేశారు, అనంతరం ఇందిరమ్మ చీరలను మహిళలకు అందజేశారు ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ వార్డు మెంబర్లు స్వప్న , సవిత, సువర్ణ, గ్రామ పాలన అధికారి సావిత్రి తోపాటు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## జర్నలిస్ట్ లను సన్మానించిన రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్...

**సూర్య ఇందూరు**




నిజామాబాద్ నగర ప్రెస్ క్లబ్ లో 30వ తేదీన నిర్వహించిన ఎన్నికలలో గెలుపొందిన నిజామాబాద్ అర్బన్ ప్రింట్ మీడియా జర్నలిస్టు యూనియన్ సభ్యులను తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. నిజామాబాద్ ప్రెస్ క్లబ్ ఆర్గనైజింగ్ సెక్రటరీగా రాజు, ఉపాధ్యక్షులుగా సతీష్ గౌడ్,ఈసీ సభ్యులుగా సుదర్శన్, సితారే కృష్ణ లు అర్బన్ ప్రింట్ మీడియా జర్నలిస్ట్ యూనియన్ నుండి విజయం సాధించారు. వీరిని తెలంగాణ ఆల్ పెన్షనర్స్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఈవిల్ నారాయణ, ఉపాధ్యక్షులు ప్రసాద్ రావు,విద్యాసాగర్, బాలస్వామి, సాయిలు,వెంకటేష్, రాజేశ్వర్,తదితరులు కలిసి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో అర్బన్ ప్రింట్ మీడియా జర్నలిస్ట్ యూనియన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారన్నారు.

**- కొత్త కలెక్టర్ను కలిసిన బోధన్ సబ్ కలెక్టర్**

**సూర్య బోధన్**



నిజామాబాద్ కలెక్టర్గా ఉన్న వినయ్ రెడ్డి బదిలీపై వెళ్ళగా ఆయన స్థానంలో ఇలా త్రిపాఠి నూతన కలెక్టర్గా బాధ్యతలు చేపట్టారు. బుధవారం బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో కలెక్టర్ను మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేసి స్వాగతం పలికారు. బాధ్యతలు చేపట్టిన కలెక్టర్ను సబ్ కలెక్టర్ అభినందనలు తెలిపారు.

## ఓటర్ జాబితా పనులను పరిశీలించిన సబ్ కలెక్టర్

**సూర్య బోధన్**



బోధన్ మునిసిపల్ కార్యాలయాన్ని సబ్ కలెక్టర్ వికాస్ మహతో బుధవారం తనిఖీ చేశారు. మునిసిపాలిటిలో కొనసాగుతున్న ఎన్నికల సంబంధిత పనుల పురోగతిని ఆయన సమీక్షించారు. ఓటర్ల జాబితా దంపింగ్ ప్రక్రియను పిఎస్లు, వార్డుల వారిగా పరిశీలించి ఎలాంటి పొరపాట్లు లేకుండా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.

**ఎంపీడీవో తహరా బేగం ఆధ్వర్యంలో**

**సోమార్పేట్ సర్పంచ్ గా కురుమ పాపయ్య ప్రమాణ స్వీకారం**

**సూర్య ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి మండలం లోని సుమార్పేట్ గ్రామంలో పలు సమస్యల వల్ల పంచాయతీ సర్పంచ్ ప్రమాణ స్వీకారం వాయిదా పడటంతో బుధవారం మండల పరిషత్ అధికారి తాహెరా బేగం, ఆధ్వర్యంలో, సోమార్పేట్ గ్రామ పంచాయతీ సర్పంచిగా కురుమ పాపయ్య ను ప్రమాణస్వీకారం చేయించారు ఆయనతో పాటు ఉప సర్పంచ్ మరియు వార్డ్ మెంబర్లు పంచాయతీ పాలకవర్గ సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేశారు. ప్రమాణ స్వీకారం అనంతరం సర్పంచ్ పాపయ్య మాట్లాడుతూ గ్రామంలో ఎటువంటి సమస్యలు తలెత్తకుండా కృషి చేస్తానని గ్రామ ప్రజలకు ఎటువంటి ఆటంకం తలెత్తకుండా తన వంతు విధులు నిర్వహిస్తానని అధికారుల సమక్షంలో అభివృద్ధిని కొనసాగిస్తారని ఎమ్మెల్యే మదన్మోహన్ ఆదేశానుసారం అభివృద్ధిలో పాలుపంచుకొని గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ ప్రకాష్ పంచాయతీ కార్యదర్శి, గ్రామ పరిపాలన అధికారి, గ్రామ ఉపసర్పంచ్ వార్డ్ మెంబర్లు పలువురు గ్రామపంచాయతీ పెద్దలు గ్రామస్తులపాల్గొన్నారు.

## జనవరి 2న త్రైబంది సమావేశం

**- నీటిపారుదల శాఖ డిప్యూటీ ఇంజనీర్ వెంకటేశ్వర్లు**

**సూర్య ఎల్లారెడ్డి**

యాసంగి పంటల సాగు కోసం పోచారం ప్రాజెక్ట్ ఆయకట్ట రైతులకు జనవరి 2 తేదీన ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో సమావేశం నిర్వహిస్తున్నట్లు బుధవారం నీటిపారుదల శాఖ డివిజనల్ ఇంజనీర్ వెంకటేశ్వర్లు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బి జోన్ ఆయకట్ట రైతులు,వివిధ గ్రామాల సర్పంచులు ఆవేశానికి హాజరై నీటి విడుదల గురించి చర్చించి అభిప్రాయాలు తెలుపాలన్నారు.

## జిల్లా బ్యాంక్ మేనేజర్ ల తో భద్రత సమీక్ష సమావేశం నిర్వహించిన పోలీస్ కమిషనర్

(మొదటి పేజి తరువాయి)

పోలీస్ కమీషనర్ స్పష్టం చేశారు. క్యాష్ లోడింగ్ సమయంలో ఏ టి ఎమ్ స్థితి గతులు తప్పనిసరిగా చూడాలి. జిల్లాలో శాంతిభద్రతలు కాపాడటంలో బ్యాంకులు, పోలీస్ శాఖ పరస్పర సహకారం చాలా కీలకమని, ప్రజల ఆస్తి భద్రతే లక్ష్యంగా కఠిన చర్యలు తీసుకుంటామని పోలీస్ కమీషనర్ తెలిపారు. ఈ సందర్భంలో సమావేశంలో పాల్గొన్న బ్యాంకు అధికారుల నుండి అభిప్రాయాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అదనపు డి. సి. పి. ( అడ్మిన్ ) జి. బస్వా రెడ్డి , నిజామాబాదు ఎ. సి. పి రాజా వెంకట్ రెడ్డి , సైబర్ క్రైమ్ ఎ. సి. పి, వై. వెంకటేశ్వర్ రావ్, ట్రాఫిక్ ఎ. సి. పి మస్తాన్ అలీ , స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ శ్రీశైలం , లీడ్ బ్యాంకు మేనేజర్, సునీల్, నిజామాబాదు జిల్లా లోని అన్ని బ్యాంకు మేనేజర్ లు,నిజామాబాదు టౌన్ సి. ఐ. శ్రీనివాస్ రాజ్, నిజామాబాదు నార్త్ రూరల్ సి. ఐ శ్రీనివాస్ పాల్గొన్నారు.

## బాల సదనం చిన్నారులతో కలసి నూతన సంవత్సర వేడుకలలో జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్

(మొదటి పేజి తరువాయి)

నెరవేరేలా కృషి చేయాలని ప్రోత్సహించారు. ఈ సందర్భంగా 134.9 లక్షలతో నూతనంగా నిర్మిస్తున్న బాలసదనం భవన నిర్మాణాన్ని పరిశీలించి అన్ని హంగులతో మార్చి లోగా నిర్మాణ పనులు పూర్తి చేయాలని కాంట్రాక్టర్ ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్ ట్రైనీ రవితేజ, %ఎషీ% ప్రమీల, %వవజూతీ%, జిల్లా బాలల పరిరక్షణ అధికారి స్రవంతి, సంబంధిత అధికారులు, బాలసదనం సిబ్బంది పాల్గొన్నారు.

## కళాభవన్ నిధులు వెంటనే మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరిన అర్బన్ ఎమ్మెల్యే..

(మొదటి పేజి తరువాయి)

తెలిపారు. కాంట్రాక్టర్కు బకాయిలు పెండింగ్లో ఉండటం, అంచనాలు మారడం వల్ల రూ.70 కోట్లకు పైగా బిల్లులు చెల్లించాల్సి ఉందని ఎమ్మెల్యే వివరించారు. అద్భుతమైన నిర్మాణంగా రూపుదిద్దుకుంటున్న కళాభవన్ పూర్తయితే జిల్లా కళాకారులకు, సాంస్కృతిక కార్యక్రమాలకు శాశ్వత వేదికగా నిలుస్తుందని అన్నారు. అందువల్ల కళాభవన్ పనులను త్వరితగతిన పూర్తి చేయడానికి మిగిలిన నిధులను వెంటనే మంజూరు చేసి, నిజామాబాద్ నగరానికి న్యాయం చేయాలని ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ ప్రభుత్వాన్ని కోరారు.

## బస్సాపూర్ శివారులో రోడ్డు ప్రమాదం వ్యక్తి మృతి



**సూర్య- బిక్కనూర్**

మండలంలోని బస్వాపూర్ గ్రామ శివారులో బుధవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో గ్రామానికి చెందిన చాకలి స్వామి (56) అనే వ్యక్తి మృతి చెందినట్లు, గ్రామ సర్పంచ్ పద్మ స్వామి తెలిపారు. జాతీయ రహదారి రోడ్డు దాటుతుండగా గుర్తుతెలియని వాహనం ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు, ఈ మేరకు పోలీసులకు సమాచారం అందించినట్లు సర్పంచ్ చెప్పారు. విషయం తెలుసుకున్న ఎస్ఐ ఆంజనేయులు ఘటన స్థలానికి చేరుకొని శవాన్ని పంచనామా నిమిత్తం కామారెడ్డి ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు ఎస్సై ఆంజనేయులు తెలిపారు

## పారిశుధ్య పనులు పరిశీలించిన సర్పంచ్,ఎంపీవో

**సూర్య,లింగంపేట్**

లింగంపేట్ మండలంలోని లింగంపల్లి ఖుర్ధ గ్రామంలో బుధువారం ఎంపీవో మాలహరి, గ్రామ సర్పంచ్ గొల్ల ప్రత్యూష సాయిరాం పారిశుధ్య పనులు,పరిశీలించారు. అన్ని వీదులు తిరిగుతు ఇంటింటికి నీరు వస్తున్నాయా లేదని ప్రజలను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో పారిశుధ్య కార్మికులు చేపట్టిన మురికి కాలువల తొలిగింపు పనులను ఎప్పటికప్పుడు చేపట్టాలని వారికి సూచించారు. వీరివెంట ఉప సర్పంచ్ సంతోష్, పంచాయతీ కార్యదర్శి భవాణి, పంచాయతీ సిబ్బంది,గ్రామస్థులు పాల్గొన్నారు.

# నిజామాబాద్ జిల్లా కేంద్రంలో రాత్రికి రాత్రే ఆక్రమణలు

**సూర్య ఇందూరు**

నిజామాబాద్ జిల్లా కేంద్రంలో రోడ్లు డ్రైనేజీలు కబ్జాకు గురవుతున్నాయి. జిల్లా కేంద్రంలోని నెహ్రూ పార్క్ పెద్ద పోస్టాఫీసు వద్ద రోడ్డు పక్కన ఆక్రమణ జరుగుతుంది. రాత్రికి రాత్రే నగరంలో కబ్జాలు వెలుస్తున్నాయి. జిల్లా కేంద్రం నుంచి చుట్టు పక్కల గ్రామాలకు వెళ్లే ఆటోలను ఇక్కడ నిలుపుకున్న స్థలంలో మొరం పోసేందుకు పనులు ప్రారంభించారు. యధేచ్ఛగా రోడ్డు పక్కన ఆక్రమణలు జరుగుతుంటే అడ్డుకునే వారు లేకుండా పోయారు. మున్సిపల్ కార్పొరేషన్ అధికారుల గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరమే లేదు. ఎవరు కబ్జా చేస్తే



మాకేంది నెల నెల జీతం వస్తే చాలు అన్నట్లు ఉంది వ్యవహారం. నిజామాబాద్ నగరంలో ప్రధాన రోడ్డు పక్కన ఖాళీ స్థలం కనిపిస్తే చాలు కబ్జా చేసేస్తున్నారు. పెద్ద పోస్టాఫీసు పక్కనే ఓ దుకాణదారుడు ఏకంగా టెలిఫోన్ స్తంభం వరకు పర్మినెంట్ గోడ నిర్మించుకుని రోడ్డుకు అడ్డంగా వ్యాపారం చేస్తున్నాడు. ఈ రోడ్డులో ఆక్రమణలతో ప్రతి రోజు ట్రాఫిక్ జామ్ అవుతుంది. నిజామాబాద్ నగరంలో అవసరం లేని ప్రాంతాల్లో ట్రాఫిక్ పోలీసులు నిబంధనలు అమలు చేస్తున్నారు. ట్రాఫిక్ సమస్య ఉన్న ప్రాంతాల వైపు కన్నెత్తి చూడటం లేదు. నెహ్రూ పార్క్ నుండి పెద్ద బజార్ రోడ్డులో ఆర్.టి.సి బస్సులతో పాటు భారీ వాహనాలు రాకపోకలతో ట్రాఫిక్ సమస్య ఎదురవుతుంది. రోడ్లు ఉంది వాహనాలు నడిచేందుకా లేక ఆక్రమించి వ్యాపారాలు చేసుకునేందుకా అనేది సంబంధిత అధికారులు ప్రజలకు సమాధానం చెప్పాల్సిన అవసరం ఉంది.

## కల్యాణలక్ష్మి-షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

**సూర్య బాన్సువాడరూరల్**



బాన్సువాడ నియోజకవర్గంలో కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాల కింద మొత్తం 78 మందిలబ్ధి దారులకు. 78,09,048/ విలువైన చెక్కులను రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహా దారులు, బాన్సువాడ నియోజ కవర్గ శాసన సభ్యులు పోచా రం శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర ఆగ్రోస్ చైర్మన్ శ్రీ కాసుల బాల రాజు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, పేద కుటుంబాల ఆడబిడ్డల పెళ్లిళ్లు భారం కాకుండా ఉండా లనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను ప్రవేశ పెట్టారని తెలిపారు. ఈ పథకాలు పేద, మైనారిటీ కుటుంబాలకు వరంగా మారాయని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సహాయం అందేలా చర్యలు తీసుకుం టున్నామని అన్నారు. రాష్ట్ర ఆగ్రోస్ చైర్మన్ కాసుల బాలరాజు మాట్లాడుతూ, తెలంగాణ ప్రభుత్వం సంక్షేమంలో దేశానికే ఆదర్శంగా నిలుస్తోందని, పేదల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. వివాహ సమయంలో ఆర్థిక ఇబ్బందులు లేకుండా ఈ పథకాలు ఎంతో ఉపయోగ పడుతున్నాయని అన్నారు. రుద్రూర్ మండలంలో 31 మంది కల్యాణలక్ష్మి లబ్ధిదా రులకు, 20 మంది షాదీ ముబారక్ లబ్ధిదారులకు కలిపిమొత్తం51మందికి51,05,916/చెక్కులను పంపిణీ చేశారు. చందూర్ మండలం లో 25 మంది కల్యాణలక్ష్మి లబ్ధిదా రులకు, ఇద్దరు షాదీ ముబారక్ లబ్ధిదారులకు కలిపి మొత్తం 27 మందికి రూ. 27,03,132/- విలువైన చెక్కులను అంద జేశారు. కార్యక్రమంలో రుద్రూర్, చందూర్ మండలాల అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## గొర్రెలకు నట్టల నివారణ మందుల పంపిణీ

**సూర్యవేల్పూర్**



ఈరోజు వేల్పూరు మండలంలోని రామన్నపేట గ్రామంలో గొర్రెలకు మేకలకు ఉచిత నట్టల నివారణ మందులు త్రాగించడం జరిగిందని మండల పశువైద్య అధికారి సంతోష్ రెడ్డి తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బేల్దారి నవీన్ ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మండల అధికారి డాక్టర్ సంతోష్ రెడ్డి గొర్రె మేకల పెంపకదారులకు మూడు నెలలకు ఒకసారి నట్టల మందులు తప్పకుండా త్రాగించుకోవాలి అని సూచించారు. ఈ కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది పి సురేష్ గంగాధర్, దయానంద్ అబ్దుల్ జావిద్ గోపాలమిత్ర పాల్గొన్నారు.

## స్నేహ సొసైటీలో జన్మదిన వేడుకలు

**సూర్య ఇందూర్**



స్థానిక మారుతి నగర్ లో గల స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రీ కన్స్ట్రక్షన్ దివ్యాంగుల పాఠశాలలో కీర్తిశేషులు మాధవి రెడ్డి జయంతి వేడుకలను ఆమె తల్లిదండ్రులు బివి రమణారెడ్డి, లక్ష్మీదేవి దివ్యాంగుల మధ్య నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె తండ్రి రమణారెడ్డి మాట్లాడుతూ తమ కుమార్తె మాధవి రెడ్డి మరణించి 11 సంవత్సరాలు అవుతుందని ఆమెకు చిన్నపిల్లలు అంటే అమృతమైన ఇష్టమని ఆమె లేని లోటును దివ్యాంగ బాలల్లో చూసు కుంటు న్నామని అందుకే ఆమె పుట్టినరోజును ప్రతి సంవత్సరం దివ్యాంగుల మధ్య జరుపుకుంటున్నామని ఆమె పేరిట మాధవిరెడ్డి ఫౌండేషన్ ఏర్పాటు చేసి దివ్యాంగులకు, పేద ప్రజలకు సహాయం అందిస్తున్నామని ఆయన తెలిపారు. ఆమె జన్మదినాన్ని పురస్కరించుకొని దివ్యాంగులు సహాయార్థం 25వేల రూపాయల చెక్కును అందిస్తున్నామని అదేవిధంగా మానసిక దివ్యాంగులకు యోగ నేర్పించి వారిని ప్రయోజకు లుగా మారుస్తున్న యోగ ఉపాధ్యాయురాలు వీణ కు వేల 2500 రూపాయలు చెక్కును అందించారు అనంతరం దివ్యాంగులకు మిఠాయిలు మరియు బిస్కెట్లను పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో ముబారక్ నగర్ కాలనీవాసులు శ్రీనివాస్, కవితలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్నేహ సొసైటీ కార్యదర్శి ఎస్. సిద్దయ్య, అందుల ప్రత్యేక పాఠశాల ప్రిన్సిపాల్ జ్యోతి, మానసిక దివ్యాంగుల పాఠశాల ప్రిన్సిపల్ రాజేశ్వరి పాఠశాలల సిబ్బంది మానసిక దివ్యాంగులు, అందులు పాల్గొన్నారు..

## అయ్యప్ప స్వామికి అభిషేకం

**సూర్య వేల్పూర్**



వేల్పూర్ మండల కేంద్రంలోని అయ్యప్ప స్వాములు స్వామి సన్నిధానంలో అయ్యప్ప స్వామికి అభిషేక కార్యక్రమాన్ని నిర్వహించారు. నోముల నర్సారెడ్డి స్వామి వారికి పంచామృత అభిషేక కార్యక్రమాన్ని నిర్వహించారు. స్వాములు భజన కీర్తనలతో ప్రత్యేక పూజలను చేశారు. స్వామివారి దీక్షలను ప్రతి ఏడు స్వీకరించి స్వామి కరుణాకటాక్షాలు స్వీకరిస్తామని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో సన్నిధానం స్వాములు భక్తులు తదితరులు హాజరయ్యారు.

## ఆరోగ్య కార్యక్రమాలను విజయవంతంగా పూర్తి చేయాలి

**సూర్య- బిక్కనూర్**



కేంద్ర రాష్ట్ర ప్రభు త్వాలు ప్రవేశపెట్టి ఆరోగ్య కార్య క్రమా లను విజయవం తంగా పూర్తి చేయా లని, మండల వైద్యాధికారి దివ్య చెప్పారు. బుధవారం మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిలో ఆరోగ్య సిబ్బందితో నెలవారి సమావేశాన్ని నిర్వహించారు. నెలలో చిన్నారు లకు గర్భిణీలకు ఇచ్చిన టీకాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తీర్ణ అధికారి వెంకటరమణ, ఆరోగ్య సిబ్బంది ఉన్నారు.

## ఎస్ఐని కలిసిన కొండాపూర్ సర్పంచ్

**సూర్య రాజంపేట**



రాజంపేట మండలంలోని కొండాపూర్ గ్రామ సర్పంచ్ క్రిష్ణ బుధవారం రాజంపేట ఎస్ఐ రాజు ను మర్యాదపూర్వకంగా కలిశారు. గ్రామంలోని ప్రస్తుత పరిస్థితులు, నెలకొన్న సమస్యలను ఎస్ఐ దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా శాంతిభద్రతల పరిరక్షణతో పాటు చిన్నపాటి వివాదాల పరిష్కారానికి పోలీస్ శాఖ పూర్తి సహకారం అందించాలని సర్పంచ్ కోరారు. ప్రజలకు భద్రతా భావాన్ని కల్పించేలా కృషి చేస్తామని ఎస్ఐ హామీ ఇచ్చారు.

## జూనియర్ కళాశాల మంజూరు చేయాలి

**- సర్పంచ్**

**సూర్య రాజంపేట**



రాజంపేట మండల కేంద్రంలో నూతన జూనియర్ కళాశాల మంజూరు చేయాలని కోరుతూ బుధవారం ఇంటర్మీడియట్ జిల్లా నోడల్ అధికారి షేక్ సలాం గారికి వినతి పత్రం అందజేశారు. రాజంపేట సర్పంచ్ దుబ్బని శ్రీకాంత్ ఆధ్వర్యంలో గ్రామ యువతతో కలిసి అధికారులు కార్యాలయానికి వెళ్లి అభ్యర్థన చేశారు. మండల కేంద్రంలో జూనియర్ కళాశాల లేకపోవడం వల్ల విద్యార్థులు దూర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తోందని వారు వివరించారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని వెంటనే కళాశాల మంజూరు చేయాలని కోరారు.

## ఐక్యమత్యంతోటే గ్రామాల అభివృద్ధి

**-సర్పంచ్**

**సూర్య- బిక్కనూర్**



గ్రామాలలో కులమతాలకతీతంగా ఐకమత్యంతో కలిసిమెలిసి ఉండాలని, మండలంలోని భగీర్తిపల్లి గ్రామ సర్పంచ్ గంగయ్యగారి నర్సింలు చెప్పారు. బుధవారం గ్రామంలో సివిల్ రైట్స్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్ ఐ బాల య్య మాట్లాడుతూ గ్రామంలో సమస్యలను ఐక్యమత్యంతో పరిష్కరించు కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గీర్దవర్ హాస్టల్ వార్డెన్ శ్రీనివాస్,జిపిఓ రవి, కానిస్టేబుల్ వినయ్ కుమార్, పంచాయతీ కార్యదర్శి సౌజన్య,వార్డ్ సభ్యులు అశోక్, రాజు గ్రామస్తులు పాల్గొన్నారు.

## రైతులు రిజిస్ట్రేషన్ తప్పనిసరి చేసుకోవాలి

**సూర్య వేల్పూర్**

వేల్పూర్ మండలంలోని రైతులు తప్పనిసరిగా రిజిస్ట్రీ చేసుకోవాలని వ్యవసాయ అధికారి సాయిరామరాజు తెలిపారు. స్థానిక మీసేవ కేంద్రాల్లోని లేదా వ్యవసాయ విస్తరణ అధికారికి సంప్రదించినట్లయితే రిజిస్ట్రీ పూర్తి చేస్తారని తెలిపారు. పిఎం కిసాన్ మరియు ఇతర ప్రభుత్వ పథకాలు పొందేందుకు ప్రతి రైతు రిజిస్ట్రీ చేసుకోవాలని సూచించారు చేసుకొని యెడల ప్రభుత్వ పథకాలు అందే అవకాశం ఉండదని తెలిపారు. పట్టా పాస్ బుక్ జిరాక్స్, ఆధార్ కార్డు, ఆధార్ కార్డు లింక్ అయినా ఫోన్ నెంబర్ తీసుకువెళ్లి రిజిస్ట్రీ చేసుకోవాలని సూచించారు.

## అనాథ శవానికి ఆత్మబంధువులై అంత్యక్రియలు నిర్వహిస్తున్న ఇందూరు యువత స్వచ్ఛంద సేవ సంస్థ

**సూర్య ఇందూర్**



గత వారం రోజుల క్రితం అనారోగ్యం తో మరణించిన అనాథ శవానికి అంత్యక్రియలను ఇందూరు యువత స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో బుధవారం దేవి థియేటర్ పక్కన గల సార్వజనిక్ శ్మశాన వాటికలో సాంప్రదాయ పద్ధతిలో అంతిమ సంస్కారాలు నిర్వహించడం జరిగింది. అనాథ శవానికి సంబంధించిన సంబాధికులు అయినవారు ఎవరు లేకపోవడంతో 1 టౌన్ పోలీసుల అనుమతితో,ఈ అంత్యక్రియలను నిర్వహించటమ్ జరిగింది. ఈ కార్యక్రమంలో యూవీ ఫౌండేషన్ ఫౌండర్ దొడ్డి సుజన్ కుమార్ మరియు ఇందూరు యువత స్వచ్ఛంద సేవ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు మద్దుకురి సాయిబాబు, కోశాధికారి జయదేవ్ వ్యాస్,1టౌన్ పోలీస్ సిబ్బంది రాజగోపాల్, తదితరులు పాల్గొన్నారు.

# అన్నా తప్పయింది నా హిందూ బంధువులారా నన్ను క్షమించండి

- హిందువుల మనోభావాలను కించపరిస్తే శిక్షించండి..! -హిందువుల జోలికొస్తే బొంద పెడతాం
- ఎల్లారెడ్డి యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ సంతోష్ నాయక్ రెండు రోజుల క్రితం ఓ సభలో జైశ్రీరామ్ అనొద్దు బజరంగ్దళ్ ఉండదు,అనే మాటకు బగ్గుమన్న బజరంగ్దళ్
- బుధవారం రామాలయం పాదాల వద్ద సాష్టాంగ నమస్కారం చేయించిన బజరంగ్దళ్
- హిందూ బంధువుల ఆత్మాభిమానంపై అన్న మాటకు రాముని పాదాల వద్ద సాష్టాంగ నమస్కారం చేసిన సంతోష్ నాయక్
- జై శ్రీరామ్ అనే మాటకు అడ్డు చెప్పే వారెవరైనా సరే వదిలి పెట్టేదే లేదు బజరంగ్దళ్ ఘాటు విమర్శ

**సూర్య ఎల్లారెడ్డి**

ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో రెండు రోజుల క్రితం ఎల్లారెడ్డి యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ సంతోష్ నాయక్, ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని ఎనిమిది మండలాల యూత్ అధ్యక్షులతో పాటు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు ఏలే మల్లికార్జున్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో దురాహం కారంగా దురుసుగా తన నోటికి వచ్చినట్టు జైశ్రీరామ్ అనొద్దు గ్రామాలలో జైశ్రీరామ్ అనే వారిని మాట్లాడిన మాటలు పట్ల ఎల్లారెడ్డి యూత్ కాంగ్రెస్ అధ్యక్షునిపై ఎల్లారెడ్డి జైశ్రీరామ్ యువసేన బజరంగ్దళ్ లో అగ్గిరాజుకొని కాంగ్రెస్ నాయకుడు సంతోష్ నాయక్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. క్షమాపణలు కోరకపోతే క్షమించేది లేదని ,దురుసుగా మాట్లాడిన మాటలకు కటిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. విషయం దూరం పెరగడంతో, ఎల్లారెడ్డి యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ సంతోష్ నాయక్ గ్రామాలలో జై శ్రీరామ్ అనొద్దు బజరంగ్దళ్ ఉండదు గ్రామాలలో అని తప్పుగా మాట్లాడినటువంటి ఈ సంతోష్ నాయక్ ని ఎల్లారెడ్డి లోని రామాలయం ముందు తీసుకొచ్చి రామునికి సాష్టాంగ నమస్కారం చెప్పించి జైశ్రీరామ్ అనిపించి బజరంగ్దళ్ వారికీ హిందూ సమాజానికి క్షమాపణ చెప్పించడం జరిగింది ఏ రాజకీయ పార్టీ వారైనా సరే ఎవరైనా సరే హిందువుల జోలికి హిందూ దేవుళ్ళ జోలికి వచ్చినట్టయితే దేహశుద్ధి చేసి



బుద్ధి చెప్తామని బజరంగ్దళ్ హెచ్చరించింది. అనంతరం సభలో మాట్లాడిన కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడు సంతోష్ నాయక్ రామాలయం వద్ద మాట్లాడు తూ, బజరంగ్దళ్ సభ్యులకు పాదాభివం దనం చేసి నన్ను మన్నించండి మరోసారి నేను ఇలాం టి తప్పుడు మాటలు మాట్లాడను మాట్లాడి నట్లయితే నన్ను క్షమించకండి అంటూ బజరంగ్ద ళ్ సభ్యులను వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి బజరంగ్దళ్ సేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రణాళిక బద్ధంగా చదివితేనే ఉన్నత లక్ష్యాలను చేరుకోగలం

- జిల్లా మానసిక వైద్యాధికారి డా రమణ - చెడు వ్యసనాలకు దూరంగా ఉంటేనే ఉజ్వల భవిష్యత్తు ఎక్సైజ్ ఎస్సై విక్రమ్ కుమార్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

కామారెడ్డి పట్టణ పరిధిలోని లింగాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బుధవారం మానసిక ఆరోగ్యం మత్తు పదార్థాల నిరోధకంపై జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, ఎక్సైజ్ శాఖల సంయుక్త ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా మానసిక వైద్యాధికారి డా. రమణ, ఎక్సైజ్ ఎస్సై విక్రమ్ కుమార్ ముఖ్య అతిథులుగా పాల్గొని విద్యార్థులతో చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా మానసిక వైద్యాధికారి డా.రమణ మాట్లాడుతూ..పరీక్షా కాలంలో విద్యార్థులు తీసుకోవాల్సిన జాగ్రత్తలను, మానసిక ఆరోగ్యం కాపాడుకోవడానికి పాటించా ల్సిన జాగ్రత్తలను తెలిపారు. క్రమశిక్షణగా ఉంటూ ప్రణాళిక బద్ధంగా చదువుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఈ వయస్సులో విద్యార్థులకు ఏర్పడే ఆకర్షణ తాలూకు విషయాలను విస్మరించి, ఉన్నత లక్ష్యాల వైపు వెళ్లాలని వివరించారు. విద్యార్థులతో పలు



మానసిక సమస్యలకు కారణమయ్యే విషయాలపై, టీనేజీలో వచ్చే అవరోధాలపై చర్చించి, పలు ప్రశ్నలను నివృత్తి చేశారు. అనంతరం ఎక్సైజ్ ఎస్సై విక్రమ్ కుమార్ మాట్లాడుతూ.. మాదక ద్రవ్యాల నిరోధకం కోసం విద్యార్థులు చేయాల్సిన విషయాలను వివరించారు. తమ ఇళ్లల్లో, ఇంటి చుట్టుపక్కల మత్తు పదార్థాలకు బానిసయ్యి తమ విలువైన జీవితాలు వ్యర్థం చేసుకుంటున్నారని, అటువంటి వారి వివరాలను తమకు తెలియజేయాలని చెప్పారు. విద్యార్థులకు మానసికంగా ఎటువంటి ఒత్తిడిని పెట్టుకోవద్దని తెలిపారు. చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని ముఖ్యంగా మొబైల్, ఫోన్లకు దూరంగా ఉండాలని సూచించారు. తమ కుటుంబసభ్యులకు మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలను తెలపాలని వివరించారు. డ్రగ్స్ కు బానిసైన వ్యక్తులను ఇదివరకే పట్టుకొని, తీవ్రంగా మందలించి, కౌన్సిలింగ్ అందించినట్లు విద్యార్థులకు తెలిపా రు. మాదక ద్రవ్యాల నిరోధానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని సూచించారు. మత్తు పదార్థాల నిరోధకం, పొగాకు వాడకంపై జిల్లా సైకియాట్రి క్ సోషల్ వర్కర్ డా.రాహుల్ విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించారు. మానసిక సమస్యల పరిష్కారానికి టోల్ ఫ్రీ నెంబర్ 14416 ను, మత్తు పదార్థాల విషయాలు తెలియజేయాలను కుంటే 14446 ను సంప్రదించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కమల, ఉపాధ్యాయులు సత్యం, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆధునిక పద్ధతుల్లో దోమల నివారణకై డెంగ్యూ మలేరియా రాకుండా చర్యలు

**సూర్య కామారెడ్డి టౌన్**

జిల్లాల్లో ప్రబలుతున్న డెంగ్యూ వ్యాధుల నివారణకై దోమలను నివారించడం కొరకు ఆధునిక పద్ధతుల్లో అండ్ స్ప్రే కాకుండా, పవర్ స్ప్రే ద్వారా ఎక్కడైతే అధిక దోమలు నివసిస్తాయో ఆ ప్రాంతాల్లో స్ప్రే చేయడంతో పాటు మురికి కాలువలలో , పబ్లిక్ టాయిలెట్స్ మరుగుదొడ్లు ప్రభుత్వ స్థలాలు ఆఫీసులతోపాటు బస్టాండులతో పాటు దోమలు జీవించకుండా దోమల స్థావరాలు ఎక్కడైతే ఎక్కువగా ఉంటాయో వాటిని నివారించడం కోసమే ఆధునిక పద్ధతుల్లో నలుగురు చేసే పనిని ఒక్కరు చేసే విధంగా ఆధునికంగా నూతన పద్ధతుల్లో డెంగ్యూ తో పాటు పలు వ్యాధులను అరికట్టడం కోసము మలేరియా నుండి ప్రజలను రక్షించడం కోసము డెంగ్యూ జ్వరాల నుండి రక్షించడం కోసం అప్రమత్తమై జిల్లా మలేరియా అసిస్టెంట్ అధికారి శ్రీనివాస్ రెడ్డి గారు కామారెడ్డిలో కార్యక్రమం చేపట్టడం జరిగింది .ఈ కార్యక్రమంలో హెచ్ఈఓ లు గంగాధర్ నవీన్ కుమార్ , శ్రీనివాస్ హెచ్ ఏ రామ్ రెడ్డి హెచ్ ఏ భాగయ్య సత్తయ్య ఎఫ్ డబ్ల్యూ పాల్గొన్నారు.



## దివ్యాంగుల సహాయార్థం 25వేల రూపాయల చెక్కు

**సూర్య ఇందూరు**

నిజామాబాద్ నగరంలోని మారుతి నగర్ లో స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రీ కన్స్ట్రక్షన్ దివ్యాంగుల పాఠశాలలో బుధవారం మాధవి రెడ్డి జయంతి వేడుకలను ఆమె



తల్లిదండ్రులు బివి. రమణారెడ్డి మరియు లక్ష్మీదేవి దివ్యాంగుల మధ్య నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె తండ్రి రమణారెడ్డి మాట్లాడుతూ... తమ కుమార్తె మాధవిరెడ్డి మరణించి 11 సంవత్సరాలు అవుతుందని ఆమెకు చిన్నపిల్లలు అంటే అమృతమైన ఇష్టమని ఆమె లేని లోటును దివ్యాంగ బాలల్లో చూసుకుంటున్నామని అందుకే ఆమె పుట్టినరోజును ప్రతి సంవత్సరం దివ్యాంగుల మధ్య జరుపుకు ంటున్నామని ఆమె పేరిట మాధవిరెడ్డి ఫౌండేషన్ ఏర్పాటు చేసి దివ్యాంగులకు మరియు పేద ప్రజలకు సహాయం అందిస్తున్నామని ఆయన తెలిపారు. ఆమె జన్మదినాన్ని పురస్కరించుకొని దివ్యాంగులు సహాయార్థం 25వేల రూపాయల చెక్కును అందిస్తున్నామని అదేవిధంగా మానసిక దివ్యాంగులకు యోగ నేర్పించి వారిని ప్రయోజకులుగా మారుస్తున్న యోగ ఉపాధ్యాయురాలు వీణ కు వేల 2500 రూపాయలు చెక్కును అందించారు. అనంతరం దివ్యాంగులకు మిఠాయిలు మరియు బిస్కెట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముబారక్ నగర్ కాలనీవాసులు శ్రీనివాస్ మరియు కవితలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్నేహ సొసైటీ కార్యదర్శి ఎస్. సిద్దయ్య,అందుల ప్రత్యేక పాఠశాల ప్రిన్సిపాల్ జ్యోతి, మానసిక దివ్యాంగుల పాఠశాల ప్రిన్సిపల్ రాజేశ్వరి మరియు పాఠశాలల సిబ్బంది మానసిక దివ్యాంగులు మరియు అందులు పాల్గొన్నారు.

## మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల పత్రాల అందజేత

**సూర్య రెంజల్**



కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్నటువంటి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేపట్టుకునే, లబ్ధిదారులకు పట్టాలను పంపిణీ చేసినట్లు సర్పంచ్ తిరుపతి లలిత హనుమాన్లు తెలిపారు. బుధవారం మండల కేంద్రంలోని లబ్ధిదారు లకు ప్రభుత్వం మంజూరు చేసినటువంటి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పట్టాలను అందజేశారు. నిరుపేదల సొంతింటి కళా నిర్మాణం ఇందిరమ్మ ఇండ్లతో సాధ్యమవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాజేందర్, కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు ఇంద్రారెడ్డి, గ్రామస్తులు, లబ్ధిదారులు తదితరులు ఉన్నారు.

## అయ్యప్ప ఆలయంలో ఘనంగా గణపతి హెూమం

**సూర్య,లింగంపేట్**

లింగంపేట్ మండల కేంద్రంలోని ఉత్తర శబరిమల శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప ఆలయంలో బుధవారం ఉదయం గణపతి హెూమం వైభవంగా జరిగిందని ఆలయ ధర్మకర్త రవి గౌడ్ గురుస్వామి



తెలిపారు. బ్రహ్మోత్తములు జయ కృష్ణ ఆధ్వర్యంలో ఆలయ కమిటీ ఈ హెూమాన్ని నిర్వహించిందన్నారు.మాల ధారణ చేసిన స్వాములు ఈ హెూమంలో పాల్గొన్నారు.అయ్యప్ప భక్తులు తమ ఆధ్యాత్మిక ప్రయాణాన్ని ప్రారంభించే ముందు అడ్డంకులు తొలగిపోవడానికి, విజయం సంపద, జ్ఞానం కోసం చేసే ఒక ముఖ్యమైన పూజ కార్యక్రమని పేర్కొన్నారు.ఇది సాధారణంగా అయ్యప్ప మాలధారణ స్వాముల ఇరుముడి సందర్భంగా ముందుగా గణపతి హెూమం చేపడతారని అన్నారు.ఈ కార్యక్రమంలో చంద్రమౌళి గురు స్వామి,సిద్ధగౌడ్ గురు స్వామి,రామారావు గురు స్వామి,దత్తు గురుస్వామి,కన్నె గురు స్వామి గిరిధర్,నాయుడు స్వామి,అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలి..

- ఎంపీడీవో ప్రవీణ్ కుమార్

**సూర్య , నాగిరెడ్డి పేట్**



మండలంలోని ఆయా గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలని ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ అన్నారు. బుధవారం మండలంలోని గోలి లింగాల గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను ఆయన పరిశీలించారు.లబ్ధిదారులతో మాట్లాడి పనులు త్వరగా పూర్తి చేయాలని సూచించారు. అనంతరం గ్రామం పంచాయతీ కార్యాలయంలో పాలకవర్గంతో పలు అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమాల్లో గ్రామ సర్పంచ్ బుర్రయకాయల రోజా,బాబు, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ పంచాయతీ కార్యదర్శి సంతోష్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు పంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు.

## తెలంగాణ తిరుమలను దర్శించుకున్న డీసీసీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్

**సూర్య,బీర్కూర్**

తెలంగాణ తిరుమల దేవస్థానాన్ని బుధవారం డిసిసి అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ దర్శించుకున్నారు. డిసిసి బాధ్యతలు స్వీకరించిన అనంతరం తొలిసారి ఆలయాన్ని



సందర్శించడం జరిగిందని ఆయన తెలిపారు. ఆయన రాకతో బీర్కూరు మండలం కేంద్రంలో కార్యకర్తలు నాయకులు బైక్ ర్యాలీతో స్వాగతం పలికారు. అనంతరం కాంగ్రెస్ నాయకులతో ముచ్చటించారు. మండల కాంగ్రెస్ నాయకులు శాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేశారు ఆయన వెంట బీర్కూరు మండలం కాంగ్రెస్ అధ్యక్షుడు బోయిని శంకర్, మాజీ ఎంపీపీ రఘు, కాంగ్రెస్ నాయకులు శశికాంత్, బసవరాజ్ తదితరులు ఉన్నారు.

# శ్రీ చైతన్య పాఠశాలలో ఉపాధ్యాయులకు ఘన సత్కారం

**సూర్య ఇందూర్**

శ్రీ చైతన్య పాఠశాల కొంపల్లి-5 వ శాఖ నందు 2024-2025 విద్యా సంవత్సరంలో బోధించిన ఉపాధ్యాయులను గౌరవంగా సత్కరించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏజిఎం కె.శ్రీనివాసరావు, హై స్కూల్ అకడమిక్ కోఆర్డినేటర్స్ పాల్గొని ఉపాధ్యాయ బృందాన్ని సత్కరించారు. ఏజిఎం కే.శ్రీనివాసరావు మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యార్థుల భవితను తీర్చిదిద్దుటకు అహోర్నిశలు శ్రమించి విద్యార్థుల జీవితాల్లో వెలుగు నింపుతున్నార న్నారు. వారి అనుభవం పిల్లలకు ఎంతో ఉపయోగపడుతుందని,మంచి మార్కులు సాధించి వారి తల్లిదండ్రులకు పాఠశాలకు పేరు తీసుకురావాలని తెలిపారు. పాఠశాలలో భోదించే ప్రతి ఉపాధ్యాయుడు అపార అనుభవంతో పాటు అంకిత భావంతో



పనిచేసే తత్వాన్ని కలిగి ఉండటం వలన నేడు శ్రీ చైతన్య పాఠశాలలు ప్రభంజనాలు సృష్టిస్తుందని తెలిపారు. విద్యార్థులు ఎలాంటి విషయాలకు మరలకుండా చదువు పైన దృష్టి సారించి రాబోవు సమయాన్ని సరిగ్గా ఉపయోగించి పరీక్షలలో మీ సత్తాచాటాలన్నారు. ఇలాంటి గురువులు మనకు ఉండడం మన అదృష్టం అని తెలిపారు. తను కరుగుతూ ఎందరికో వెలుగులు పంచాడు. తను పలుకుతూ ప్రపంచాన్ని పరిచయం చేశాడు.మాడిపోయే మ్రానును సైతం చిగురించేలా చేసి, తీయని ఫలాలను అందించేలా చేసేవారే ఉపాధ్యాయులు అని ప్రిన్సిపాల్స్ నాగమణి, చందు అన్నారు.ఈ కార్యక్రమంలో కొంపల్లి జోన్ ఏజీఎం కే శ్రీనివాసరావు,పాఠశాల ప్రిన్సిపల్స్ నాగమణి, చందు హై స్కూల్ కోఆర్డినేటర్స్ చుండూరి రవి మరియు సోమేశ్, సీబీఎస్ఈ కోఆర్డినేటర్ రవికుమార్, డీన్ గోవింద్, ఐపిఎల్ ఇన్చార్జి సీతారాం రెడ్డి,ఎం పి ఎల్ ఇంచార్జి సందీప్,ఐకాన్ ఇంచార్జి రాములు, ఉపాధ్యాయిని ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థులు పాల్గొని 2025-2026 విద్యా సంవత్సరంలో శ్రీ చైతన్య పాఠశాలలు పదో తరగతి ఫలితాల్లో ప్రభంజనం సృష్టిస్తుందని అన్నారు.

## అధికారులను సన్మానించిన రామేశ్వర్ పల్లి పాలకవర్గ సభ్యులు

**సూర్య- బిక్కనూర్**



మండలంలోని రామేశ్వర్ పల్లి నూతన గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు బుధవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ సునీత, డిప్యూటీ తహసీల్దార్ రోజా రెడ్డి,ఎంపీడీవో రాజ్ కిరణ్ రెడ్డి,ఎస్సై ఆంజనేయులు లను వేరువేరుగా మర్యాద పూర్వకంగా కలిసి, స్థానిక సమస్యల పై చర్చించి, వారిని శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. గ్రామాభివృద్ధికి తమ వంతుగా అధికారులు తోడ్పాటు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చేపూరి రాణి రాజు, ఉపసర్పంచ్ వినోద్ గౌడ్, వార్డ్ మెంబర్లు మద్ది కృష్ణారెడ్డి,ఓల్లెపు శశికుమార్, తేలు భవాని ధర్మ స్వామి, మన్నే కళ్యాణి రవిలు పాల్గొన్నారు.

## విద్యార్థుల బాధ్యత ప్రతి ఒక్కరిది

### - జిల్లా రవాణా శాఖ అధికారి శ్రీనివాస్

**సూర్య కామారెడ్డిజిల్లా ప్రతినిధి**

విద్యార్థు నా బాధ్యత అందరిదని జిల్లా రవాణా శాఖ అధికారి శ్రీని వాస్ తెలిపారు. జిల్లాలో ఆటో రిక్షాలు, ఇతర వాహనాల ద్వారా ప్రయాణించే విద్యార్థుల భద్రతను ప్రధానంగా దృష్టిలో ఉంచుకొని,



జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, జిల్లా రవాణా అధికారి ఆదేశాల మేరకు ఆటో రిక్షాలు, మినీ క్యాబ్లపై విస్తృత స్థాయిలో తనిఖీలు నిర్వహించారు.ఈ తనిఖీల సందర్భంగా కామారెడ్డి జిల్లాలోని బాన్సువాడ, పిట్లం, తాడ్వాయి, కామారెడ్డి ప్రాంతాల్లో నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న వాహనాలను గుర్తించి, సహాయక మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు వాటిని సీజ్ చేశారు.ఈ సందర్భంగా జిల్లా రవాణా అధికారి శ్రీనివాస్ మాట్లాడుతూ, విద్యార్థుల భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను పాఠశాలకు పంపే సమయంలో వారు సురక్షితమైన వాహనాలలో ప్రయాణిస్తున్నారా అనే విషయాన్ని తప్పనిసరిగా పరిశీలించాలని, అలాగే రహదారి భద్రతా నియ మాలు పాటించేలా రవాణా శాఖకు పూర్తి సహకారం అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## కామారెడ్డి జిల్లా లో 30, 30(ఎ) పోలీసు యాక్ట్ అమలు

### - జిల్లా. ఎస్పీ రాజేష్ చంద్ర

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

కామారెడ్డి జిల్లాలో శాంతి భద్రతలను దృష్టిలో వుంచుకొని నెల రోజుల పాటు (జనవరి 1వ తేది నుండి 31 వరకు) జిల్లా వ్యాప్తం గా 30,30(ఎ) పోలీసు యాక్ట్ 1861 అమలులో ఉంటుం దని కామారెడ్డి జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర తెలిపారు. దీని ప్రకారం పోలీసు అధికారుల



అనుమతి లేకుండా జిల్లా ప్రజలు ధర్నాలు, రాస్తా రోకోలు, నిరసనలు, ర్యాలిలు, పబ్లిక్ మీటింగ్ లు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని తెలిపినారు. అలాగే ప్రజా ధనాన్ని నష్టం కల్గించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరా దని ఎస్పీ హెచ్చరించారు. కాబట్టి జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు తమకు ఈ విషయంలో సహకరించాలని తెలిపారు. అనుమతి లేకుండా పై చర్యలకు పాల్పడితే సంబంధిత వ్యక్తులపై చట్టరిత్య కఠిన చర్యలు తీసుకోవడం జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర అన్నారు.

## ఎరువుల పంపిణీ పరిశీలించిన వ్యవసాయ అధికారులు

**సూర్య- బిక్కనూర్**



మండలంలోని జంగంపల్లి సింగిల్ విండో సొసైటీ కార్యాలయం వద్ద రైతులకు ఎరువుల పంపిణీ కార్యక్రమాన్ని వ్యవసాయ అధికారులు పరిశీలించారు. ఈ సందర్భంగా జె డి ఏ శైలజ మాట్లాడుతూ ఎరువుల పట్ల రైతులు ఆందోళన చెందవద్దని, ఎరువులు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. రైతులు అవసరానికి మించి ఎరువులను కొనుగోలు చేయ వద్దన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి మోహన్ రెడ్డి, ఏ డి ఏ అపర్ణ, మండల వ్యవసాయ శాఖ అధికారి నరేంద్ర, గ్రామ సర్పంచ్ వాణి వాసు యాదవ్, ఏఈఓ లిఖిత రెడ్డి, సొసైటీ సిబ్బంది వంశీ రైతులు పాల్గొన్నారు.

## పద్మశాలి క్యాలెండర్ ను ఆవిష్కరించిన పద్మశాలి అధ్యక్షుడు విద్యా రవికుమార్

### -జిల్లా పద్మశాలి అధ్యక్షుల సమక్షంలో ఘనంగా క్యాలెండర్ ఆవిష్కరణ

**సూర్య ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి పద్మశాలి అధ్యక్షులు విద్య రవికుమార్ ఆధ్వర్యంలో జిల్లా పద్మశాలి అధ్యక్షులు శ్రీ సిరిగాద లక్ష్మీనరసింలు సమక్షంలో బుధ వారం 2026 నూతన క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఎల్లారెడ్డి పట్టణ పద్మశాలి సంఘ భవనంలో పద్మశాలి క్యాలెండర్ ను ఆవిష్కరించారు, అనంతరం జిల్లా పద్మశాలి అధ్యక్షులు నర్సింలు, ఎల్లారెడ్డి పద్మశాలి అధ్యక్షులు విద్యా రవికుమార్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు సిరిగాద లక్ష్మీనరసింహులు పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు విద్య రవికుమార్, ప్రధాన కార్యదర్శి పద్మ కాశీరాం, కోశాధికారి గూడ రామకృష్ణ ఉపాధ్యక్షులు షేర్ల సోమేశ్వర్, ఎల్లారెడ్డి పట్టణ పాండి పెద్దమనుషులు, పట్టణ పద్మశాలి కార్యవర్గం తో పాటు , మహిళా కార్యవర్గ నాయకురాలు మ్యాథరి సుజాత శ్రీనివాస్,, తమ్మల లాస్య, గూడ మానస, తో పాటు ఎల్లారెడ్డి మండల పద్మశాలి కార్యవర్గం పాల్గొన్నారు

## సెల్ఫోన్ను తెలివిగా ఉపయోగించాలి

### - వాసవి హైస్కూల్లో అవగాహన కార్యక్రమం

**సూర్య బాన్సువాడరూరల్**

బాన్సువాడ వాసవి ఉన్నత పాఠశాలలో బుధవారం "సెల్ ఫోన్ను తెలివిగా ఉపయో గించడం ఎలా?"అనే అంశంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులందరూ ఉత్సాహంగా పాల్గొని, సెల్ ఫోన్ వినియోగంపై వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించారు.పిల్లలు నృత్య ప్రదర్శనలు, నినాదాల ద్వారా సెల్ఫోన్ను అనవసరమైన విషయాలకు కాకుండా విద్య, విజ్ఞానం, వ్యక్తిత్వ వికాసానికి ఎలా ఉపయో గించాలో అవగాహన కల్పించారు.సెల్ఫోన్ను అతిగా వినియో గించడం వల్ల కలిగే దుష్పరి ణామాలు,పరిమితంగా మరియు అవసరానికి అనుగుణంగా వినియోగించాల్సిన అవసరాన్ని విద్యార్థులు తమ ప్రదర్శనల ద్వారా చక్కగా వివరించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధా నోపాధ్యాయు రాలు బి.లక్ష్మీ శ్వేత మాట్లాడుతూ, విద్యార్థులు సెల్ఫోన్ను సద్వినియోగం చేసు కుంటే భవిష్యత్తులో మంచి ఫలితాలు సాధిం చగలరని అన్నారు. ఉపాధ్యాయ బృందం విద్యార్థులను అభినందించి, ఇలాంటి అవగాహన కార్యక్రమాలు నిరంతరం నిర్వహిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో వాసవి హైస్కూల్ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.




## వేల్పూర్ లో సునీల్ రెడ్డి జన్మదిన వేడుకలు

**సూర్య వేల్పూర్**



వేల్పూర్ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ నాయకులు బాల్కొండ నియోజకవర్గ ఇన్చార్జి ముత్యాల సునీల్ రెడ్డి జన్మదిన వేడుకలను నాయకులు కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి సునీల్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఒకరినొకరు కేకు తినిపించుకొని సునీల్ రెడ్డి ప్రజల గుండెల్లో నిలిచిపోయారని పేద హృదయాల పెన్నిధి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నర్సారెడ్డి, రమణ, గౌరాయి నరేందర్, ఆయాగ్రామల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## అందుబాటులో నువ్వుల పంట విత్తనాలు

**సూర్య వేల్పూర్**




| SL. NO. | CROP | VARIETY | SIZE OF PACKING | SALE PRICE PER BAG (In Rs/-) |
|---|---|---|---|---|
| 1 | SESAMUM | JCS-1020 | 02 Kg Bag | 342.00 |
| 2 | DURATION | 85-90 DAYS | | |
| 3 | SOWING TIME | 15TH JANUARY to 15th FEBRUARY | | |
| 4 | YIELD | 5 to 8 Quintal per Acre. | | |

రైతులు జనవరి మాసంలో నువ్వుల పంట వేసే రైతులకు తెలంగాణ ప్రభుత్వం విత్తనాల సరఫరాను చేస్తుందని మండల వ్యవసాయ అధికారులు తెలియజేశారు. 85 రోజులు నుండి 90 రోజుల వరకు పంట సమయం కాగా ఎకరానికి ఐదు నుంచి ఎనిమిది క్వింటాళ్ల దిగుబడి వస్తుందని తెలిపారు. జనవరి 15 నుండి ఫిబ్రవరి 15 లోపు విత్తనాలు భూమిలో వేసుకోవాలని తెలిపారు. నువ్వుల రకం జి సి ఎస్ 1020 రకం అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. రెండు కేజీల బ్యాగు ధర 342 గా ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. కావలసినవారు 9849 90 8755 ఫోన్లో సంప్రదించలని తెలిపారు.

# తాత్కాలిక ఆనందం కోసం మీ విలువైన భవిష్యత్తును నాశనం చేసుకోవద్దు

**- బి నరహరి ఇన్స్పెక్టర్ కామారెడ్డి టౌన్**

**సూర్య కామారెడ్డి టౌన్**

నూతన సంవత్సరం వేడుకలను ఆనందంగా, చట్టానికి లోబడి జరుపుకోవాలని కామారెడ్డి పట్టణ ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ...డిసెంబర్ 31 సందర్భంగా కామారెడ్డి పట్టణ పరిధిలో విస్తృతంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించబడతాయి. మద్యం సేవించి వాహనం నడిపితే కఠిన చర్యలు తప్పవు.నూతన సంవత్సర వేడుకల పేరిట డీజేలు, అధిక శబ్దం వచ్చే సౌండ్




బాక్సులు వినియోగించినా ఉపేక్షించేది లేదు. ప్రజల ప్రశాంతతకు భంగం కలిగిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటాం.అలాగే మైనర్లు వాహనాలు నడిపి పట్టుబడితే, వాహనం నడిపిన మైనర్తో పాటు వాహనం ఇచ్చిన తల్లిదండ్రులు లేదా వాహన యజమానులపై కూడా కేసులు నమోదు చేస్తాం.ప్రతి ఒక్కరూ చట్టాన్ని గౌరవిస్తూ, ఇతరుల ప్రాణాలకు ప్రమాదం కలగకుండా, సురక్షితంగా నూతన సంవత్సరాన్ని స్వాగతించాలి.మీ కుటుంబం ఆనందంగా ఉండాలంటే, మీరు బాధ్యతగా ఉండాలి.

## కోతుల భయంతో జారిపడి మహిళ మృతి

**సూర్య, శంకరపట్నం**

శంకరపట్నం మండలం లింగాపూర్ గ్రామంలో విషాద ఘటన చోటుచేసుకుంది.గ్రామానికి చెందిన కేసిరెడ్డి విమల (59) అనే మహిళ కోతుల దాడి భయంతో ప్రమాదవశాత్తు జారిపడి మృతి చెందారు. బుధవారం ఉదయం ఆమె ఇంటిముందు కోతులు బీభత్సం సృష్టించడంతో, ఇంట్లోకి చొరబడతాయేమోనని భావించి వాటిని వెళ్లగొట్టేందుకు ప్రయత్నించారు.ఈ క్రమంలో ఒక్కసారిగా అదుపుతప్పి ఇంటి ముందున్న గచ్చు నేలపై పడిపోయారు. పడ్డ సమయంలో తలకు తీవ్ర గాయాలయ్యాయి. ఇది గమనించిన కుటుంబ సభ్యులు ఆమెను చికిత్స కోసం హుజురాబాద్ ఏరియా ఆసుపత్రికి తరలించారు. అయితే మార్గమధ్యంలోనే ఆమె మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు.ఈ ఘటనపై స్థానికులు కేశవపట్నం ఎస్ఐ శేఖర్ రెడ్డికి సమాచారం అందించారు.పోలీసులు ఘటనపై విచారణ చేపట్టారు.

### రాష్ట్రస్థాయి చెకుముకి సైన్స్ సంబరాలలో

## అంక్సాపూర్ విద్యార్థుల ప్రతిభ

**సూర్య వేల్పూర్**



ఈనెల 26 నుండి 28 వరకు కరీంనగర్ జిల్లాలోని పారమిత పాఠశాలలు జరిగిన రాష్ట్రస్థాయి చెకుముకి సైన్స్ సంబరాలకు వేల్పూర్ మండలంలోని జడ్పిహెచ్ఎస్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు సిహెచ్ రుద్రతేజ ఎం రుచిత బి సహస్రలు పాల్గొనగా వారితోపాటు గైడ్ టీచర్ పి రఘునాథ్ వెళ్లారని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు తెలిపారు.మరియు వారు అక్కడ వివిధ రకాల పోటీలలో పాల్గొని అందులో మంచి నైపుణ్యం పొందిన దానికి గాను వారికి చెకుముకి బ్యాగ్స్ పుస్తకాలు మరియు రాష్ట్రస్థాయి పార్టిసిపేషన్ సర్టిఫికెట్లు ఇవ్వడం జరిగిందని పాఠశాల జిహెచ్ఎం ఆర్ మల్లీశ్వరి గారు తెలిపారు .ఈ సందర్భంగా గై టీచర్ రఘునాథ్ మాట్లాడుతూ మూడు రోజులలో కరీంనగర్ లో చెకుమకి సంబరాలలో విద్యార్థిని విద్యార్థులకు అనేక రకాల యాక్టివిటీస్ కార్యక్రమంలో మరియు రాత పరీక్షలు పాల్గొన్నారు. దానికి గాను ప్రశంసా పత్రాలు విద్యార్థులకు లభించాయని తెలిపారు. ఈ మూడు రోజుల్లో మొదటి రోజు వివిధ రకాల శాస్త్రవేత్తలతో ముఖాముఖి కార్యక్రమం జరిగింది అదేవిధంగా మ్యాజిక్ షోలు కూడా నిర్వహించడం జరిగింది. రెండవ రోజు కరీంనగర్ లోని గాయత్రి పంప్ హౌస్ కాళేశ్వరం 8వ యూనిట్కు ఫీల్డ్ ట్రిప్ కు తీసుకెళ్లడం జరిగిందని తెలిపారు. పంపు హౌస్ ఎలా పనిచేస్తుందో అక్కడ ఇంజనీర్లు క్లుప్తం గా వివరించారు. మూడవరోజు క్లోజింగ్ సెర్మన్లో విద్యార్థిని విద్యార్థులకు బ్యాగులు పుస్తకాలు సర్టిఫికెట్లు అందజేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర అధ్యక్షులుగా చెలిమెల రాజేశ్వర్ విద్యార్థిని విద్యార్థులను అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు పాఠశాల ఉపాధ్యాయులు రాజేంద్ర యమునా జాన్సన్ వేణుగోపాల్ సి ఆర్ పి మూర్తి మరియు వివిధ పాఠశాల నుంచి వచ్చిన ఫిజికల్ సైన్స్ కాంప్లెక్స్ ఉపాధ్యాయులు మరియు సోషల్ ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగింది.

### ఎంపీడీవో తహారా బేగం ఆధ్వర్యంలో సోమార్పేట్ సర్పంచ్ గా కురుమ పాపయ్య ప్రమాణ స్వీకారం

**సూర్య ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి మండలం లోని సుమార్పేట్ గ్రామంలో పలు సమస్యల వల్ల పంచాయతీ సర్పంచ్ ప్రమాణ స్వీకారం వాయిదా పడటంతో బుధవారం మండల పరిషత్ అధికారి తాహెరా బేగం, ఆధ్వర్యంలో, సోమార్పేట్ గ్రామ పంచాయతీ సర్పంచిగా కురుమ పాపయ్య ను ప్రమాణస్వీకారం చేయించారు ఆయనతోపాటు ఉప సర్పంచ్ మరియు వార్డ్ మెంబర్లు పంచాయతీ పాలకవర్గ సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేశారు. ప్రమాణ స్వీకారం అనంతరం సర్పంచ్ పాపయ్య మాట్లాడుతూ గ్రామంలో ఎటువంటి సమస్యలు తలెత్తకుండా కృషి చేస్తానని గ్రామ ప్రజలకు ఎటువంటి ఆటంకం తలెత్తకుండా తన వంతు విధులు నిర్వహిస్తానని అధికారుల సమక్షంలో అభివృద్ధిని కొనసాగిస్తారని ఎమ్మెల్యే మదన్మోహన్ ఆదేశానుసారం అభివృద్ధిలో పాలుపంచుకొని గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ ప్రకాష్ పంచాయతీ కార్యదర్శి, గ్రామ పరిపాలన అధికారి, గ్రామ ఉపసర్పంచ్ వార్డ్ మెంబర్లు పలువురు గ్రామపంచాయతీ పెద్దలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలకు సిలిండర్, గ్యాస్ స్టవ్ లు

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలకు పెద్దపల్లి జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో "ప్రభుత్వ పాఠశాలలకు మధ్యాహ్న భోజనం వంట కోసం " LPG గ్యాస్ సిలిండర్లు, స్టౌవ్ పాఠశాలలకు సరఫరా చేయగా స్థానిక శ్రీరాంపూర్ గ్రామ సర్పంచ్ బంగారి రమేష్ చేతులమీదుగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు అత్తె రాజారాం కు అందజేశారు. ఈ సందర్భంగా పాట చాలా విచ్చేసిన సర్పంచ్ బంగారి రమేష్ ను మండల విద్యాధికారి సిరిమల్లె మహేష్, ఉపాధ్యాయులు పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలో మంచి నైపుణ్యం కలిగిన ఉపాధ్యాయులు ఉన్నారని కావున పిల్లలు క్రమశిక్షణతో మంచిగా చదువుకోవాలని కోరారు. అలాగే పాఠశాలకు ఏ అవసరం ఉన్న వసతుల విషయంలో నేను సహకరిం చడానికి ముందు ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం సిహెచ్ విజయ్ కుమార్, ఐఆర్పి సుమలత విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## కలెక్టర్ ఆదేశాల మేరకు విద్యార్థులు ప్రయాణించే వాహనాల విస్తృత తనిఖీ చేసిన రవాణా శాఖ అధికారులు

**సూర్య కామారెడ్డి /గాంధారి**



జిల్లాలో ఆటో రిక్షాలు మరియు ఇతర వాహనాలలో ప్రయాణించే విద్యార్థుల భద్రతను ముఖ్యంగా పరిగణలోకి తీసుకుని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, జిల్లా రవాణా అధికారి ఆదేశాల మేరకు గాంధారి ప్రాంతంలో ఆటో రిక్షాలు, మినీ క్యాబ్లపై విస్తృత తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల సందర్భంగా కామారెడ్డి పరిధిలో నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న వాహనాలను సహాయక మోటార్ వాహనాల తనిఖీ అధికారీ మధుకర్ గుర్తించి సీజ్ చేశారు.ఈ సందర్భంగా జిల్లాలో ఇప్పటి వరకు 30 వాహనాలను సీజ్ చేయడం జరిగిందని తెలిపారు.అదేవిధంగా, విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలను పాఠశాలకు పంపే సమయంలో వారు సురక్షితంగా ప్రయాణిస్తున్నారా అనే అంశంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, రహదారి భద్రతా నియమాలను కట్టుబాటుగా పాటించేలా రవాణా శాఖకు సహకరించాలని అధికారులు విజ్ఞప్తి చేశారు.

## ఒకే పేజీలో క్యాలెండర్ రూపొందించిన ఒజ్జ అక్షితను అభినందించిన ఉపాధ్యాయులు,గ్రామస్తులు

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



సంవత్సర క్యాలెండర్ లో నెలకు ఒక పేజీ చొప్పున 12 పేజీలు ఉంటాయి. అయితే మండలంలోని తారుపల్లి ఉన్నత పాఠశాలలో 8 వ తరగతి చదువుతున్న చిన్నారి ఒజ్జ అక్షిత 2026 నూతన సంవత్సర క్యాలెండర్ లోని 12 నెలలకు సంబంధించిన సమాచారాన్ని ఒకే పేజీలో పొందుపరిచి అందరిచే శభాష్ అనిపించుకుంటున్నది. క్యాలెండర్ పైభాగాన ప్రజలను చైతన్యపరిచేలా పలు సామాజిక అంశాలతో కూడిన నినాదాలు రాశారు. తన పాఠశాలలో ఆంగ్ల ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న కూరపాటి సత్య ప్రకాష్ రావు ప్రోత్సాహంతో ఇట్టి క్యాలెండర్ రూపొందించినట్లు అక్షిత తెలిపారు. అక్షిత రూపొందించిన క్యాలెండర్ను చూసిన పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్. శ్యామ్ సుందర్ రెడ్డి, ఉపాధ్యాయ బృందం ఎన్. ఆగయ్య, డి. ఎల్లయ్య, కె. సత్య ప్రకాష్ రావు, గ్రామస్తులు అభినందించారు.

## నాగన్పల్లికి ఆర్టిసి బస్సులను నడపాలి

**సూర్య బోధన్**



బోధన్ మండలం నాగన్పల్లికి బస్సులు నడపాలని ఏఐఎస్బి విద్యార్థి సంఘం నాయకులు కోరారు. బోదన్ బస్ డిపో సూపరింటెండెంట్ గిరిని కలిసి వినతి పత్రం అందజేశారు.

## గ్లోబల్ లాంగ్వేజ్ ఇంగ్లీష్.. అందరూ నేర్చుకోవాలి

**- డాక్టర్. శ్రీనివాస్ రెడ్డి - తపోవన్ హై స్కూల్ లో ఇంగ్లీష్ కార్నివల్**

**సూర్య జగిత్యాల**

ఇంగ్లీషు గ్లోబల్ లాంగ్వేజ్ అని దానిని నేర్చుకోవడం ద్వారా భవిష్యత్తులో అనేక ఉన్నత అవకాశాలు అందిపుచ్చుకోవచ్చని ప్రముఖ వైద్యులు డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఇంగ్లీష్ భాష మీద అవగాహన, పట్టు కొరకు బుధవారం జిల్లా కేంద్రంలోని దేవిశ్రీ గార్డెన్లో తపోవన్ హై స్కూల్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఇంగ్లీష్ కార్నివల్ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. డాక్టర్ శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ఇంగ్లీష్ భాషా గురించి ఎన్నో విషయాలను తెలిపారు. ఇంగ్లీష్ రావాలంటే ఇంగ్లీష్ పత్రికలు ఇంగ్లీష్ కి సంబంధించిన రకరకాల మ్యాగజిన్లు చదవాలని అన్నారు. .ఈ కార్యక్రమం లో పిల్లలు ఇంగ్లీష్ కు సంబంధించిన రకరకాల స్కిట్స్,కన్వర్జేషన్లు, స్పీచ్ ఆహ్వాన పత్రికల సమాచారం ఇచ్చారు. తదనంతరం సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ఐ మల్లేశం ,అసిస్టెంట్ ప్రొఫెసర్ సాయి మధుకర్, రేచపల్లి సర్పంచ్ బాస మహేష్ పాఠశాల కరస్పాండెంట్ అనుమల్ల శ్యామ్ ,ప్రిన్సిపల్ శ్రీమతి శ్వేత, ఈ. ఈ. ఎల్. ప్రోగ్రామ్ ఇంచార్జీ కళ్యాణి , కల్చరల్ ఇంచార్జీ దూడ రాజేష్ పాఠశాల ఉపాధ్యాయ బృందం తల్లిదండ్రులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## ఇష్టపడి చదివితేనే ఉజ్వల భవిష్యత్తు

**- రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత ఈర్ల సమ్మయ్య**

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



పాఠశాల పిల్లలు పుస్తకాలను ఇష్టపడుతూ చదివితేనే వారికి ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత, సామాజిక సేవకుడు, ఊషన్నపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశా ల ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య అన్నారు. బుధవారం ఆయన కాల్వశ్రీరాంపూర్ మండలం ఊషన్నపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో భోజన విరామ సమయంలో ముందస్తుగా నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఊషన్నపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో పిల్లలకు ప్రత్యేక తరగతులను నిర్వహిస్తూ వారిని అద్భుతంగా తయారు చేస్తున్నామని, త్వరలోనే వారికి రీడింగ్, రైటింగ్ పోటీలు నిర్వహించనున్న ఆయన తెలిపారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యా యుడు ఈర్ల సమ్మయ్య, ఉపాధ్యాయులు అమృత సురేష్ కుమార్, మంద శ్రీవాణి, ఎడ్ల స్రవంతి, పిల్లలు, పలువురు పాల్గొన్నారు.